క్లుప్తంగా

క్రీస్తు మార్గంలో పయనిస్తే శాంతి



మాచర్ల రూరల్: ఏసుక్రీస్తు చూపిన ప్రేమ, కరుణ మార్గాలలో నడిస్తే శాంతి నెలకొంటుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మాచర్ల నియోజకవర్గ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రన్ ఫర్ జీసెస్ ర్యాలీలో ఆయన మాట్లాడారు. సమాజంలో శాంతి నెలకొల్పినప్పుడే ప్రాంతాలు అభివృద్ధి సాధిస్తాయని, క్రీస్తు బోధనలు ఆచరణీయమని అన్నారు. బిషప్ చాట్ల ఐజయ్యరాజు, పాస్టర్లు డొక్కా రవి కుమార్, జాన్ వెస్లి, మేడి యాకోబు, ఆనంద రావు, మాచర్ల దానియేలు, కుక్కమూడి దయానంద్, కుక్కమూడి యోహాను, జోసఫ్, పమ్మినేని షడ్రక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



రెంటచింతల: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తహసీల్దార్ దొప్పలపూడి మేరి కనకం అన్నారు. శనివారం తహసీల్దార్‌ను కార్యాలయంలో మాజీ వైస్ ఎంపీపీ గొంటు సుమంత్ రెడ్డి, మాజీ పీహెచ్‌సీ చైర్మన్ బొడపాటి రామకృష్ణ, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. నాయకులు యనిగండ్ల అప్పయ్య, ఓరుగంటి ఇన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం



రెంటచింతల: మండలంలోని మంచికల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డా. రామ లింగా రెడ్డి మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. క్యాంపు కో ఆర్డినేటర్ కె. రాజు మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్న విద్యార్థులకు ఉచితంగా వైద్య సహాయం అందచేస్తామన్నారు. ఉపాధ్యాయులు షేక్ సిలార్ అహమ్మద్, టి. వెంకటేశ్వరరావు, వై.రమణా రెడ్డి, షేక్ అహ్మద్ జానీ, వైద్య సిబ్బంది ఆప్టోమెట్రిస్ట్ ఫాతిమా, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రవేశ పరీక్ష తేదీ మార్పు



దుర్గి: దుర్గి మోడల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఈ నెల 21వ తేదీకి మార్చినట్లు ప్రిన్సిపల్ పి.బాల స్వామి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. ఈస్టర్ కారణంగా మారిన తేదీని గమనించాలన్నారు. తప్పక మోడల్ స్కూల్లో 21న ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఘర్షణలో ముగ్గురికి తీవ్ర గాయాలు



మాచర్ల రూరల్: పాత కక్షలను దృష్టిలో ఉంచుకొని వ్యక్తులు ఘర్షణ పడిన సంఘటనలో ముగ్గురికి తీవ్రంగా గాయాలయ్యాయి. ఈ సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని జమ్మలమడక గ్రామానికి చెందిన జలసూత్రపు శ్రీకాంత్, పవన్, నరసింహారావు అనే వ్యక్తులపై అదే గ్రామానికి చెందిన మల్లెల శ్రీనివాసరావు మరికొందరు కలిసి ఇంటికి వెళ్లి దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ ఘర్షణలో వారి తలకు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స నిర్వహించారు. ఈ మేరకు రూరల్ ఎస్సై రవికృష్ణ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పౌష్టికాహారంపై అవగాహన

అచ్చంపేట: పౌష్టికాహార వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రమైన అచ్చంపేటలో అంగన్‌వాడీ కార్యకర్తలు శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇందులో మండల స్పెషల్ అధికారి వి.హనుమంతరావు, ఎంపీడీవో కోయా శ్రీనివాసరావులు మాట్లాడారు. గర్భవతులు, బాలింతలు తమ పిల్లలకు ఏ విధమైన ఆహారాన్ని అందించాలో వివరించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పౌష్టిక ఆహారాన్ని తయారు చేసుకోవడం గురించి తెలిపారు. పంచాయతీ కార్యదర్శి పంతులూ నాయక్, సర్పంచ్ షేక్ జాని పాల్గొన్నారు.

కబ్జాల చెరలో వాగులు

- కనుమరుగవుతున్న జలవనరులు
- కనీసం పట్టించుకోని అధికారులు

పల్నాట వాగులు కబ్జాలకు గురవుతున్నాయి. సహజ సిద్ధంగా ఏర్పడిన అవి కబ్జారాయుళ్ల కోరల్లో చిక్కుకున్నాయి. ఎన్నో ఏళ్లుగా నీటితో గలగలా పారిన వాగులు కళతప్పి కన్పిస్తున్నాయి. తమ గర్భంలోకి చొచ్చుకు వస్తున్న ఆక్రమణలతో తల్లడిల్లుతున్నాయి. ఈ ప్రభావంతో చెరువుల ఉనికికి ప్రమాదం పొంచి ఉంది.

కారెంపూడి: పల్నాడుకు దక్షిణంగా ఉన్న నల్లమల అడవుల్లో పడిన వర్షపు నీరు, ఎత్తైన ప్రాంతాలలో కురిసన వాన నీరు పల్లపు ప్రాంతాలకు ఉత్తరంగా పాయలుగా ప్రవహించడం వల్ల పల్నాడులో వాగులు ఎక్కువగా ఏర్పడ్డాయి. అవి వివిధ గ్రామాల చెరువులకు చేరి నీటి వనరులుగా మారుతున్నాయి. భూగర్భ జలాల పరిరక్షణలో కీలకంగా ఉంటున్నాయి. మరికొన్ని దగ్గరలోని నాగులేరు, చంద్రవంక వంటి పెద్ద వాగులను చేరుతున్నాయి. తర్వాత ఆ వాగుల ద్వారా నీరంతా కృష్ణానదికి చేరడం జరుగుతోంది. ఇలా వందల సంఖ్యలో ఉన్న వాగులు పల్నాట ఉన్న 30 చెరువులను నింపుతున్నాయి. వాటిలో నీటి వృద్ధికి ఉపయోగపడుతున్నాయి. ఇలాంటి వాటిలో కొన్ని చిన్న వాగులు పూర్తిగా నామరూపల్లేకుండా పోయాయి. ఎక్కువ విస్తీర్ణం ఉన్న వాగులు క్రమేణా ఆక్రమణలకు గురవుతున్నాయి. వాగుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పట్టించుకునే దిక్కేది?

కారెంపూడి నుంచి వినుకొండ వెళ్లే రహదారిలో అడవి లోంచి వచ్చే వాగులు ఒక్కొక్కటిగా తమ రూపం కోల్పోయి అవశేషంగా కన్పిస్తున్నాయి. మండల సరిహద్దులో ఉన్న పొనుగుల ఒడ్డు (మొండి కట్ట) వాగు కన్పించకుండా పోయే పరిస్థితి దాపురించింది. బోయగుంత వాగు, ఎర్రవాగులు కూడా ఇదే దుస్థితిని ఎదుర్కొంటున్నాయి. నల్లమల అడవిలో నుంచి పరిసర పొలాలలో పడిన నీరంతా ఈ వాగుల ద్వారా ప్రవహించి నాగులేరులో కలుస్తుంది. అయితే బోయగుంత వాగు, ఎర్రవాగులు చాలా వరకు ఆక్రమణలకు గురయ్యాయి. చివరకు వాగు పరిమాణం తగ్గించి అందులోనే ప్లాట్లు పెట్టి అమ్ముకుంటున్నారు. అలాగే మాచర్ల రోడ్డులో సాగి వారి తోపు పక్కగా ప్రవహిస్తున్నా కబోది వాగుకు కూడా రియల్ ఎస్టేట్ గ్రహణం పట్టింది. సాగివారి తోపు రియల్ వ్యాపారుల చేతుల్లోకి వెళ్లడంతో తోపు మొత్తం ప్లాట్లు అయ్యాయి. ఏళ్లుగా పశుపక్ష్యాదులకు నెలవై వాటి ఆహార విహారాలకు కేంద్రమైన తోపు పక్కనే నీటితో ప్రవహిస్తూ శోభనిచ్చిన కబోది వాగుకు కూడా ఆక్రమణల కళ్లెం వేసే కృత్యాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. వాగుకు పడమర వైపు గోడ దాదాపుగా వాగులో పెట్టినట్లుగా కన్పిస్తోంది. వాగు సైజును కూడా తగ్గించారు. వాగు వస్తే నీరు పోయే మార్గం లేక రహదారిపై ఈ ఏడాది కూడా ప్రవహించింది. ఒప్పిచర్ల నల్ల చెరువు నిండడంలో ఈ వాగు ప్రవాహమే కీలకం. పంట పొలాలకు కూడా నీరందిస్తోంది. అలాగే మండలంలో ఉన్న తుమ్మల వాగు, ఈతల వాగు, రాళ్లవాగు తదితరాల విస్తీర్ణం తగ్గిపోయి కనుమరుగయ్యే పరిస్థితి దాపురించింది. వాగుల కబ్జాల వల్ల విస్తీర్ణం బాగా తగ్గిపోయి వరద నీరు పోయే మార్గం సరిగా లేక ఆ నీరు పరిసర కాలనీల్లోకి వరదలా వెల్లువెత్తుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. కొన్ని చోట్ల పంట పొలాలను వరదనీరు ముంచెత్తుతోంది. భూముల ధరలు పెరిగిన చోట వాగులను నిర్దాక్షిణ్యంగా పూడ్చేస్తున్నారు. ఇది భవిష్యత్తులో పర్యావరణానికి విపత్తుగా మారుతుంది.



కబోది వాగు

వాగుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి



వాగులు కనుమరుగవుతున్న పరిస్థితి కన్పిస్తోంది. దీనివల్ల భవిష్యత్తు తరాలకు పెద్ద ఇబ్బంది. పర్యావరణానికి కూడా హాని. సహజ సిద్ధంగా ఏర్పడిన వనరులను నాశనం చేయడమంటే జీవరాశికి హాని చేయడమే. అలా చేస్తే అది ప్రకృతి విరుద్ధం. అది ప్రకృతి ప్రకోపానికి కూడా దారితీస్తుంది. వాగులపై ఆధారపడి అనేక జీవరాశులు బతుకుతున్నాయి. అనేక గ్రామాలలో చెరువులకు నీటి చేరికకు ఇవి తోడ్పడుతున్నాయి. భూగర్భజలాల పరిరక్షణకు చాలా కీలకంగా ఉంటున్నాయి. ఒక వాగు కనుమరుగైతే దానిని మళ్లీ నిర్మించాలంటే అది సాధ్యం అయ్యే పనే కాదు, స్వార్థ ప్రయోజనాల కోసం నాశనం చేయడం తగదు. ఇప్పటికే చాలా వరకు వాగులు కుచించుకుపోయాయి. ఇలాంటి వాగులను సంరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే వినుకొండ రోడ్డులో వాగులు, మరికొన్ని చోట్ల కనుమరుగయ్యే పరిస్థితి దాపురించింది. పెద్ద వాగులను చిన్న పిల్ల కాల్వల్లా మారుస్తున్నారు.

– కొమెర అంకారావు (జాజి), పర్యావరణ వేత్త

ఇద్దరు వాహన దొంగలు అరెస్ట్

14 బైకులు స్వాధీనం

అచ్చంపేట: ద్విచక్ర వాహనాలు చోరీ చేస్తున్న ఇద్దరు దొంగలను పోలీసులు అరెస్ట్ చేసి, వారి నుంచి 14 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు అచ్చంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఐ కథనం ప్రకారం.. యడ్లపాడు మండలం లింగారావుపాలెం గ్రామానికి చెందిన యాతం వీరభద్రరావు, బెల్లంకొండ మండలంలో నివాసముంటున్న చొప్పరపు శ్రీనివాసులు పలుచోట్ల బైకులు దొంగిలించారు. గతంలోనూ ఐనవోలు పోలీసులకు పట్టుపడ్డారు. వారి నుంచి 33 బైకులు అప్పట్లో స్వాధీనం చేసుకున్నారు. జైలు శిక్ష పూర్తయ్యాక తీరు మార్చుకోలేదు. అచ్చంపేట మండలంలో దొంగతనాలు చేస్తూ సదరు బైకులను కొండూరులోని తమ బంధువుల వద్ద ఉంచారు. శనివారం ఉదయం పెదపాలెం రోడ్డులో ఇద్దరిని అరెస్టు చేశారు. దాచి ఉంచిన 14 బైకులను స్వాధీనం చేసుకుని అచ్చంపేట పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. వాటి విలువ సుమారు రూ.5 లక్షలు ఉండవచ్చన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి సత్తెనపల్లి కోర్టులో హాజరుపరిచాక రిమాండ్‌కు పంపినట్లు చెప్పారు.



నిందితుల అరెస్టు చూపుతున్న సీఐ శ్రీనివాసరావు

అగ్ని ప్రమాదాలపై అవగాహన ముఖ్యం



పిడుగురాళ్ల: అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండాలని అగ్నిమాపక శాఖ అధికారి కె. శ్రీనివాసరావు అన్నారు. అగ్నిమాపక అవగాహన వారోత్సవాలలో భాగంగా శనివారం పలు ఆసుపత్రుల్లో కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి హాస్పిటల్‌లో అగ్నిప్రమాదాల నివారణ చర్యలు తీసుకోవాలన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

మాచర్ల రూరల్: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు కోరారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ – వ్యర్థాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. శనివారం పట్టణంలో ర్యాలీలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు, తహసీల్దార్ బి.కిరణ్ కుమార్, ఎంఈఓ అల్లి సురేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజా, ఆర్ఐ అనిల్ కుమార్ తదితరులున్నారు.

రెంటచింతలలో..

రెంటచింతల: పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని ఎంపీడీఓ కె.సరోజినిదేవి అన్నారు. శనివారం రెంటచింతలలో నిర్వహించిన ర్యాలీలో ఆమె మాట్లాడారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఆర్‌డబ్ల్యూస్ ఏఈ వెన్ను వెంకటేష్, ఈఓపీఆర్డీ సీహెచ్ శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ గొంటు సుమంత్‌రెడ్డి, మాజీ సీహెచ్‌సీ చైర్మన్ బి. రామకృష్ణ, ఏపీఓ చిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గురజాలలో...

గురజాల రూరల్: స్వచ్ఛత అందరి బాధ్యత అని నగర పంచాయతీ చైర్ పర్సన్ షేక్ బడేజానీ అన్నారు. శనివారం పలు స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో చెత్తను శుభ్రం చేశారు. వైద్యశాల, నగర పంచాయతీ సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. కమిషనర్ వైవీఎస్ శివన్నారాయణ, వైద్యులు పాల్గొన్నారు.

కారెంపూడిలో...

కారెంపూడి: మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలలో శనివారం స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ జి. శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. స్థానిక పీహెచ్‌సీలో వ్యర్థాలను తొలగించారు. అధికారులు ప్రతిజ్ఞ చేశారు.



మాచర్ల రూరల్: ర్యాలీలో పోలూరి నరసింహారావు, డి.వేణుబాబు, తహసీల్దార్ బి.కిరణ్ కుమార్, అల్లి సురేష్ తదితరులు



రెంటచింతల: ర్యాలీలో పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు



గురజాల రూరల్: ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యులు తదితరులు



కారెంపూడి: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

ఘనంగా శ్రీ వేణుగోపాల స్వామి విగ్రహ ప్రతిష్ట

అమరావతి: మండల పరిధిలోని ఎండ్రాయి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్టా మహోత్సవం శనివారం ఘనంగా జరిగింది. మాజీ శాసనసభ్యుడు నంబూరు శంకరరావు ప్రత్యేక పూజలు చేశారు. తొలుత వైఎస్సార్‌సీపీ నాయకులు, ఆలయ నిర్వాహకులు శంకరరావుకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి విగ్రహానికి పూజలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు అలా లక్ష్మీనారాయణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు, నాయకులు నాయుడు రాంబాబు, నాయుడు సాంబశివరావు, కోట హరి బాబు, అళ్ళ శ్రీనివాసరెడ్డి, వీరరాఘవయ్య, షేక్ హుష్మీ, విజయసాగర్ బాబు పాల్గొన్నారు.



నాటుసారా విక్రేత అరెస్ట్

అచ్చంపేట: నాటుసారా విక్రయిస్తున్న ఇద్దరిలో ఒకరిని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ టి.తులసి అరెస్ట్ చేశారు. సంద్ర తండాకు చెందిన మాలావత్తు సత్యవతిబాయి, జడపల్లి మోటు తండాకు చెందిన బాణావతు జమలపురి నాయక్‌లు సంద్రతండా వద్ద రెండు లీటర్ల నాటుసారా విక్రయిస్తున్నారు. అదే సమయంలో దాడులు నిర్వహించామని ఇన్‌స్పెక్టర్ చెప్పారు. సత్యవతి బాయిని అదుపులోకి తీసుకున్నామని, జమలపురి నాయక్ పరారైనట్లు తెలిపారు. రెండు లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. సత్యవతి బాయిని సత్తెనపల్లి మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచడంతో రిమాండ్‌కు పంపారన్నారు.



నిందితురాలి అరెస్ట్ చూపుతున్న అధికారులు

నిరంతరాయంగా విద్యుత్ అందించాలి

పిడుగురాళ్ల: అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని ఆ శాఖ ఎస్ఈ డాక్టర్ పి. విజయ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని కొండమోడు సబ్ డివిజన్ ఆఫీసులో అన్ని విభాగాలను శనివారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజుపాలెం మండలంలోని సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించినందున క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. పిడుగురాళ్ల పట్టణానికి సంబంధించి ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఫోన్ నెంబర్ 62817 02413ను ప్రారంభించారు. కొండమోడు సబ్ డివిజన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ సబ్ స్టేషన్, బైపాస్ రోడ్డులోని సబ్ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో మాచర్ల ఈఈ ఎస్. సింగయ్య, పల్నాడు జిల్లా సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, పిడుగురాళ్ల డీఈఈ బి. నాగ సురేష్‌బాబు, ఏఈలు పవన్, పెద్ద మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న ఎస్ఈ డాక్టర్ పి. విజయ్‌కుమార్

మానవాళి కోసం క్రీస్తు ప్రాణత్యాగం

పిడుగురాళ్ల: పట్టణంలోని రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. బెస్ట్ బ్యాకరీ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ సాగింది. పాస్టర్లు మాట్లాడుతూ... జీసస్ ప్రపంచ మానవాళి కోసం శిలువపై రక్తాన్ని చిందించి ప్రాణ త్యాగం చేశారన్నారు. ఆయన మార్గం అనుసరణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాసిపోగు సాగర్‌బాబు, కోట జాన్ నాక్స్, జాన్ బాషా, కె. జయబాబు, పి. రూఫ్‌కుమార్, యోబు, విజయకుమార్, ఎం. డేవిడ్‌రాజు, ఎం. మరియదాసు, వై.అబ్రహాం, జి. పాల్ రాజ్, కె. జున్ను ఆనంద్, డి. అబ్రహాం, అమర్నాథ్, వై. సాగర్, కె. రవికుమార్, వై. దావీదు, ఎన్. జాన్ మలాకి, డి. మరియదాసు తియోతి, బి. శాంతిరాజు, టి. సుధీర్‌బాబు, కె. వరప్రసాద్, అభిషేక్, ఎ. మరియదాసు, సంద్రపాటి నాగేశ్వరరావు, జి.లూకా, రామా ఇశ్రాయేలు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాస్టర్లు, క్రీస్తు విశ్వాసులు

ఆర్థిక సంఘం కమిటీ సభ్యుడిగా పోలూరి

మాచర్ల రూరల్: కేంద్ర ప్రభుత్వ 16వ ఆర్థిక సంఘం నియమించిన కమిటీలో మాచర్లకు చెందిన మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... పల్నాడు జిల్లాకు చెందిన తనకు ఈ కమిటీలో చోటు దక్కటం ఆనందకరమన్నారు. వెనుకబడిన పల్నాటి ప్రాంతానికి నిధులు తీసుకొచ్చేందుకు ఇది దోహదం చేస్తుందన్నారు. సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్లు గట్ల కోటిరెడ్డి, ముదిశెట్టి శ్రీనివాసరావు, కొమెర చందూ గౌడ్‌లు ఆయన్ను అభినందించారు.



మాట్లాడుతున్న పోలూరి నరసింహారావు

వైఎస్సార్‌సీపీ నేతకు నివాళి

అమరావతి: మండల కేంద్రమైన అమరావతి పట్నంమాలపల్లి వైఎస్సార్‌సీపీ నాయకుడు, బూత్ కన్వీనర్ వెలగలేగి చెంచు రామారావు అనారోగ్యంతో మరణించారు. దీంతో మాజీ శాసనసభ్యుడు నంబూరు శంకరరావు శనివారం ఆయన మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. చెంచు రామారావు కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ.. కార్యకర్తలు అధైర్య పడొద్దని, తాను అందరికీ అండగా ఉంటానన్నారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు, ఎస్సీ నాయకులు తోకల సూరిబాబు, దారా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హనుమయ్యకు పరామర్శ

వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి నూతలపాటి హనుమయ్య మాతృమూర్తి ఇటీవల మరణించారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు శనివారం నూతలపాటి వారిపాలెంలోని హనుమయ్య ఇంటికి వెళ్లి పరామర్శించారు. హనుమయ్య తల్లి సీతారావమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శంకరరావు వెంట పార్టీ నాయకులు ఈదా సాంబిరెడ్డి, నరసయ్య, సతీష్ తదితరులున్నారు.



రామారావు మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న శంకరరావు తదితరులు

అంబేడ్కర్ జీవితం విద్యార్థులకు ఆదర్శం

సత్తెనపల్లి: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవితం అందరు విద్యార్థులకు ఆదర్శమని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల లక్ష్మీనారాయణ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు చదువుతున్న బాలికలలో అత్యధిక మార్కులు సాధించిన 50 మందికి జ్ఞాపిక, పెన్ను, నగదు పారితోషికం వంతున అసోసియేషన్ బాధ్యుడు బాదుగున్నల కమలాకర్ రావు, శివపార్వతి దంపతుల సహకారంతో శనివారం అందించారు. జక్కుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతిభావంతులను అభినందించారు. తర్వాత బహుమతులు ప్రదానం చేశారు. హెచ్ఎం మాధవీలత, సంఘం ప్రధాన కార్యదర్శి కేబీఆర్జే ప్రసాద్, ఉపాధ్యక్షుడు పోతులూరయ్య, బాధ్యులు పొత్తూరి రామకోటయ్య, జయ నుల్లా, బొడ్డు రామారావు, మల్లేశ్వరరావు, సుబ్బారావు, శివపార్వతి, డాక్టర్ సరికొండ రమాదేవి, పాఠశాలకు చెందిన సత్యవతి, రాధాకృష్ణ, శివపార్వతి, పద్మావతి పాల్గొన్నారు.



బహుమతులు అందుకున్న వారితో సంఘం ప్రతినిధులు

ఉత్సాహంగా రన్ ఫర్ జీసస్

సత్తెనపల్లి: స్థానిక సార్వత్రిక క్రైస్తవ సంఘాల సమాఖ్య, యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు. సీయోను లూథరన్ దేవాలయం నుంచి ఆర్‌సీఎం చర్చి, రాజుల కాలనీ, బైపాస్ రోడ్, మునిసిపల్ ఆఫీస్, గడియార స్తంభం, గోళ్ళమూడి వారి వీధి, క్రిస్టియన్ పేట మీదుగా ర్యాలీ కొనసాగింది. వివిధ క్రైస్తవ సంస్థల ప్రతినిధులు జి.సుధీర్ కుమార్, కె.సత్యం, స్వరూప్ కుమార్, దయానందం, మధు, అనిల్ కుమార్, ఇశ్రాయెల్, వి.ఆర్.కె. మూర్తి, అబ్రహాం సుధాకర్, కె. కోటేశ్వరరావు, కె.పూర్ణచంద్రరావు, బి.భాస్కరరావు, పి.ఏసు దానం, ఎస్. సత్యానందం, వి.సంతోష్ వర్మ, ఆంద్రూస్, ప్రశాంత్, దాని, కేబీఆర్‌జే ప్రసాద్, సలగాల మృత్యుంజయరావు, జొన్నలగడ్డ విజయ్‌కుమార్, వంజా సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న క్రైస్తవులు